# మనియార్డరు



ఉత్పల వెంకటవరదరాజు

ఓ ముసలమ్మ ఆవిడ యెవరయినా కావచ్చు. ఆవిడ సుగుణాలమీద మనం ఆధారపడలేం అంటాడు జార్జి బెర్నార్డ్‌షా. షా అలా చెప్పడానికి ప్రత్యేకమయిన హేతువు వుండి వుండాలి

నేను ఊరికి పోస్టుమాస్టర్‌గా వెళ్ళి మూడు నెలలయింది. అది బ్రాంచి పోస్టాఫీసు. కాబట్టి సాంపెండర్ దగ్గర నుంచి తపాలా బంట్రోతు వరకు నేనే. ఇక గ్రామస్థులు సహకార బుద్ధిగల వాళ్ళు కాబట్టి వాళ్ళే వచ్చి తమ కేమయినా వుత్తరాలొచ్చాయా? అని పరామర్శించి పోతూవుంటారు. వాళ్ళు తీసుకుపోగా మిగిలినవి నేను భోజనం చేసి పంచేస్తుంటాను.

రోజూ వచ్చే వాళ్ళలో అందరికంటె ముందుగా వచ్చే ముసలమ్మ మంగతాయారమ్మ డిటో గ్రామ కాపురస్థురాలు. ఆవిడకు కొడుకులు, కూతుళ్ళు వున్నారు. కాస్త కలిగిన కుటుంబం- అంటే ఆస్తి పరంగా కాదుగాని జనాభాపరంగా అంతా కలిసే వుంటారు.

"నాకేమన్నా మనిఆర్డరు వచ్చిందా?" యిది ఆవిడ నా యింటి గడప తొక్కుతూ అడిగే ప్రశ్న.

ఎవరిదగ్గర నుంచి? అని నే నెప్పుడూ అడగలేదు. 'రాలేదమ్మా' అని సమాధానం చెప్పేవాడ్ని.

ఓసారి ఆవిడ అడుగుతుండగా వెనుక నిలబడ్డ కోదండం ఆవిడ వెళ్ళిపోయాక అన్నాడు. 'ఈవిడకు మనియార్డరు ఎక్కడ నుంచి రావాలో తెలీదండీ. గత ఏడాది నుంచి చూస్తున్నాను. ఇదే వరస" అన్నాడు

ఈ మాట విన్న తరువాత ఆవిడ విషయంలో కుతూహలం పెరిగింది. పైగా ఆవిడ మా యింటి ఎదురుగావున్న పెంకుటింటి లోగిలిలో వుండటంవల్ల మరికాస్త శ్రద్ధ యెక్కువయింది.

మంగతాయారు కోడికూతతో లేస్తుంది. శీతాకాలమయినా చక్కగా చన్నీళ్ళతో

---

## సుబ్బారావు - సిటీ బస్

వయ్యాలోనికి. ఖాళీ లేదంటే వినవే అక్కడి వాళ్ళు విసుక్కొన్నారు. అది కాదు సార్ అదికాదు సార్-నీళ్ళు నమిలాడు సుబ్బారావు. వీలు చూసుకొని ఎలాగో వారిని తప్పించుకుని ముందుకు నడిచాడు. తను ఇందాక కూర్చున్న సీటు అదికాదు.... అదే..అదే. కంగారులో ఓ పల్లెటూరావిడ కాళ్ళు తొక్కేశాడు. ఓయమ్మో కాళ్ళు తొక్కేసినాడే కళ్ళు కనపడటంలేదేటి- దండకం మొదలుపెట్టిందావిడ. బిక్క చచ్చిపోయాడు సుబ్బారావు ఇలాంటివి పట్టించుకోడానికిది సమయం కాదనుకొన్నాడు. అలాగే తోసుకొంటూ తను యిందాక కూర్చున్న సీటు దగ్గరికి చేరుకొన్నాడు అటూ యిటూ పరికించి చూస్తున్నాడు సుబ్బారావువాలకంచూచి ఆ సీట్లో వాళ్ళకు అనుమానం వచ్చింది. ఏమిటయ్యా అలా చూస్తున్నావ్ అడిగాడు ఆ సీట్లో అతను. మరేం లేదుసార్....మరేం లేదుసార్ అటూ, యిటూ పరికించి చూస్తున్నాడు. అంతే-ఒక్కసారిగా అతనికళ్ళు మెరిశాయి. అమ్మయ్య తన అదృష్టం బాగుంది పర్వాలేదు తను లేచినవేళ మంచిదే అనుకొంటూ అప్పటివరకూ పడ్డ శ్రమంతా మర్చిపోయి ఒక్కసారి మనసులోనే దేవుణ్ని అభినందించుకొని అమాంతంగా వంగుని చేతులోకి తీసుకొన్నాడు. అది....అది-సుబ్బారావు ఆ రోజే బజారులో కొనుక్కొన్న హేండ్‌కర్చీవ్. ●

స్నానం చేస్తుంది. నిద్రలేవని వాళ్ళను నానా తిట్లూ తిట్టి మరీ లేపుతుంది. పని మనిషి తోమినట్లు తను తోము కుంటుంది. ఇంత తిని వాకిట్లో కూలబడు తుంది.

అక్కడ నుంచి లేచి సరాసరి మా యింటికొచ్చి 'నాకేమన్నా మనియార్డరు వచ్చిందా?'— అని అడుగుతుంది.

అసలీవిడకు మనియార్డరు ఎక్కడ నుంచి వస్తుంది? కొడుకెవరయినా మిలిట్రీకి పోయాడా అనుకుంటే. లేదు. భర్త పర దేశంలో వున్నాడా అంటే. లేదు. ఆయన కీర్తిశేషుడయ్యాడుట. ఆవిడకు మాజీ ప్రేమ కథ ఏమన్నా వుండి వుంటుందా? ఛ-తప్పు. లెంపలేసుకున్నాను. కూతుళ్ళెవ రయినా లేచిపోయి వుంటారా. యిలాం టివి బయటకు రావు. పెన్షన్ రావలసి వుందా? ఏడాది ఎలా ఆగిపోతుంది.

ఏమయినాసరే అడిగేయాలనుకున్నాను. ఆమెకు నేను ఏ విధంగా నయినా సహాయ పడితే బావుంటుం దనుకున్నాను. నేను ఏ రోజయితే అనుకున్నానో ఆ రోజే ఆవిడ రావటం మానివేసింది. నేను చాలా ఆశ్చర్యపోయాను. నా మనసులో భావాన్ని ఆమె చదివేసి వుంటుందా? నేను అడుగుతానని ఆమె ఎలా అనుకుంటుంది.

ఆమె ఆ రోజూ, ఆ తరువాత వారం కూడా రాలేదు కానీ నా ప్రశ్న మనసులో అలానే వుండిపోయింది. మనసులో మగ్గి పోయింది. అలా మళ్ళటానికి వీల్లేదు. అడిగి తీరాలి.

ఒక రోజు వాకిట్లో ఒంటరిగా కూర్చుంది. ధైర్యం తెచ్చుకొని ముందుకు నడిచాను "మామ్మగారూ!"

"బాబు" అంది సౌమ్యంగా.

"ఈమధ్య మనియార్డరుకు రావటం లేదే."

మంగతాయారమ్మ మందంగా నవ్వింది.

"అసలు మీకు ఎక్కడనుంచి రావాలి." తెగించి అడిగేశాను.

"ఊరులో ఒకప్పుడు- అంటే ఏడాది క్రితం ప్రెసిడెంటు పావకాలున్నాడు."

"యిప్పుడు చైర్మన్ అయ్యాడు"

"వాడే బాబూ నాకు ఓ పెన్షన్ బాబూ. హైదరాబాదు వెళ్ళి మనియార్డరు పంపు తాను అన్నాడు. దిక్కుమాలిన దాన్ని వాడికి ఓ పేసి మనియార్డరు యెప్పుడు పంపుతాడో అని యెదురుచూస్తూ ఏడాది తిరిగాను."

నేను విస్తుపోయాను నిన్నటివారం వచ్చాడు. వెళ్ళి అడిగా. నవ్వి పది రూపా యలు చేతిలో పెట్టాడు. కనీసం పాతి



''జంతులోకం'' లో ఆఫ్రికాకు చెందిన వింత పక్షి

కయినా కాదుబాబు" అంది. నా గొంతు మూగబోయింది. పైకి కనపడకుండా లోలోన నవ్వి వెనుతిరిగాను. ●



ప్రేమానుభూతి!

తరుణయవ్వనం మనసుల్ని మేల్కొలిపి మూగ రాగాలు పలికిస్తుంది. ఎండను వెన్నెలగా మార్చి నక్షత్రాలతో నాట్యం చేయిస్తుంది. ప్రేమభావం ప్రపంచస్వరూపాన్ని మార్చేస్తుంది. మహోన్నత ప్రేమానుభూతుల్ని స్పృశించి మధురభావాలకు అద్దంపట్టి మీహృదయాలను రాగరంజితం చేయగల అమూల్యనవలలు చదివి పత్రిక నుండివేరు చేసి భద్రపరుచుకోండి.

తొలినవల:

"ప్రేమమందిర"

— తోటకూర ఆశాలత

ప్రతినెలా ఒక ప్రణయ నవలా కావ్యం! ప్రతినవలా అనురాగ శోభితం!!